Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

APTEL:2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను బట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్ : 9440815774

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 249 | Price : 3/- | Pages : 4 | Thirupati - Chittoor

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :249 | శనివారం 6 సెప్టెంబర్ 2025 | వెల : 3 | పేజీలు : 4



## ఆందోళన వద్దు

**53 వేల మెట్రిక్ టన్నుల యూరియా వస్తోంది**

**అధికారిక లెక్కలు – గ్రౌండ్ లెవెల్ నిల్వలపై తనిఖీ చేయాలి**

**కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు**

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

రాష్ట్రంలో యూరియా నిల్వలు, పంపిణీ, సరఫరాలపై క్రిష్ణా, ఎన్టీఆర్, శ్రీకాకుళం, బాపట్ల, విజయనగరం, కడప, ఏలూరు, శ్రీ సత్యసాయి జిల్లాల కలెక్టర్లతో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్లతో మంత్రి మాట్లాడుతూ జిల్లాల్లో యూరియా సరఫరా సమస్యలపై కలెక్టర్లు ప్రత్యేక దష్టి సారించి సమస్యలను అధిగమించాలని సూచించారు. అధికారిక లెక్కలు – గ్రౌండ్ లెవెల్ నిల్వల్లో ఎలాంటి తేడా లేకుండా పర్యవేక్షణ జరగాలని ఆదేశించారు. జిల్లాల్లో ఉన్న యూరియా నిల్వల వివరాలను తక్షణం - మిగతా3లో

## మధ్యవర్తిత్వంతో సత్వర న్యాయం




- ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్సులో సీఎం చంద్రబాబు
- విశాఖలో ఏడీఆర్ సెంటర్ ఏర్పాటుకు సిద్ధం
- ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ ద్వారా న్యాయం అందరికీ అందుబాటులోకి రావటంతో పాటు వేగంగా సమర్థవంతంగా చేరుతుంది
- మీడియేషన్ అంశం భారత్ కు కొత్తకాదని తరాలుగా మనకు అందుబాటులో ఉంది

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం**

"పురాణాల్లో శ్రీకృష్ణుడు ఓ సమర్ధవంతమైన మధ్యవర్తిగా వ్యవహరించారు. గతంలో మన పూర్వీకులు, గ్రామపెద్దలు సమర్ధంగా మధ్యవర్తిత్వప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఈ వ్యవస్థలో మీడియేషన్, ఆర్బిట్రేషన్ ప్రక్రియలే ముఖ్య భూమిక పోషిస్తాయని అన్నారు. శుక్రవారం విశాఖలో జరిగిన ఇంటర్నేషనల్ మీడియేషన్ కాన్ఫరెన్సుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ ద్వారా న్యాయం అందరికీ అందుబాటులోకి రావటంతో పాటు వేగంగా సమర్ధవంతంగా చేరుతుందన్నారు. మీడియేషన్ అంశం భారత్ కు కొత్తకాదని తరాలుగా మనకు అందుబాటులో ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి ఇంకా మాట్లాడుతూ.. ' విశాఖపట్నంలో జ్యుడీషియల్, మధ్యవర్తిత్వ రంగాలపై చారిత్రాత్మక కాన్ఫరెన్స్ నిర్వహించటం - మిగతా3లో



## భారత్‌కు దూరమయ్యాం!

- "భారత్, రష్యాలను చైనాకు కోల్పోయినట్లు కనిపిస్తోంది. ఆ మూడు దేశాలకు ఉజ్వల, సుసంపన్నమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నా"
- ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో వ్యంగ్యంగా పోస్టు
- ట్రంప్ తీరువల్లే ఆ మూడు దేశాలు ఒక్కటయ్యాయనేది అమెరికాలోచర్చ



## అవి తప్పుదారి పట్టించేవి

- పీటర్ నవారో వ్యాఖ్యలపై మండిపడిన భారత్
- "ఈ రెండు దేశాలు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పంచుకుంటున్నాయి
- మన ఉమ్మడి ప్రయోజనాలు, ప్రజాస్వామ్య విలువలు ఇందులో ఉన్నాయి"
- పరస్పర గౌరవం, ఉమ్మడి ప్రయోజనాల ఆధారంగా ఇరు దేశాల మధ్య సంబంధాలు ముందుకు సాగుతాయి
- అలస్కాలో జరుగుతున్న సంయుక్త సైనిక విన్యాసాలు ఇందుకు నిదర్శనం

## కొత్త దశలోకి భారత్-చైనా సంబంధాలు

- 2020 గల్వాన్ ఘర్షణ తర్వాత ఉద్రిక్తతలతో నిండిన ఈ సంబంధాలు, ఇప్పుడు ఆర్థిక, రాజకీయ అవసరాల ఆధారంగా సానుకూల మార్పుల వైపు సాగుతున్నాయి.
- మరోవైపు భారత్‌కు అనేక ప్రశ్నలు ఎదురవుతున్నాయి. కానీ మొదటి సమాధానం ట్రంప్ టారిఫ్ వారే చైనా–భారత్‌ను దగ్గర చేశాయి
- ట్రంప్ పరిపాలన భారత్‌పై 50 శాతం వరకు టారిఫ్‌లను విధించడం, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను సాకుగా చూపడం ద్వారా భారత్–అమెరికా సంబంధాలకు గట్టి దెబ్బ





## మోదీ సర్కార్ మెగా డిఫెన్స్ ప్లాన్ రెడీ

- న్యూక్లియర్ వార్ షిప్స్, హైపర్ సోనిక్ మిస్సైల్స్, లేజర్, రోబోటిక్స్, ఏఐ ఆయుధాలతో భారీ ప్రణాళిక సిద్ధం
- నౌక దళం కోసం సరికొత్త ఎయిర్ క్రాఫ్ట్ క్యారియర్ నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది.
- పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ అనంతరం మోదీ ప్రభుత్వం అతిపెద్ద రక్షణ అభివృద్ధి ప్రణాళిక

## 18 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

**గవర్నర్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ విడుదల**




**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ఈ నెల 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేశారు. 18న ఉదయం 9 గంటలకు శాసనసభ ప్రారంభం కానుండగా అదే రోజు ఉదయం 10 గంటలకు శాసన మండలి ప్రారంభం కానుంది. అసెంబ్లీ ఎన్ని రోజులు నిర్వహిస్తారనేది బీఏసీ సమావేశంలో నిర్ణయం తీసుకుంటారు

## రాష్ట్రాభివృద్ధికి సహకారం అందించండి

- ప్రధాని మోదీని కోరిన మంత్రి లోకేశ్
- విశాఖలో యోగాంధ్ర నిర్వహణపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను ప్రధానికి ఇచ్చిన లోకేశ్
- ఏపీలో సెమీ కండక్టర్ యూనిట్ మంజూరు చేసినందుకు కతజ్ఞతలు
- రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల స్థాపనకు చేయూత అందించాలి
- విద్యాప్రమాణాల మెరుగుదలకు రాష్ట్ర విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేస్తున్నామని.. ఉన్నతవిద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు సహకారం అందించాలి



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, న్యూ ఢిల్లీ**

రాష్ట్రాభివృద్ధికి అన్నివిధాలా సహకారం అందించాలని మంత్రి నారా లోకేశ్ ప్రధాని నరేంద్రమోదీని కోరారు. ఈ సందర్భంగా విశాఖపట్నంలో యోగాంధ్ర నిర్వహణపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను ఈ సందర్భంగా ప్రధానికి లోకేశ్ బహుకరించారు. ప్రధాని నరేంద్ర మోదీతో మంత్రి నారా లోకేశ్ శుక్రవారం భేటీ అయ్యారు. కేంద్ర సాయం, పెండింగ్ ప్రాజెక్టులు, కేంద్ర పథకాల అమలు, తాజా రాజకీయ పరిస్థితులపై ప్రధానితో ఆయన చర్చించారు. సుమారు 45 నిమిషాల పాటు ఈ భేటీ సాగింది. రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు సహకారం అందించాలని ప్రధానిని లోకేశ్ కోరారు. ఏపీలో సెమీ కండక్టర్ యూనిట్ మంజూరు చేసినందుకు కతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల స్థాపనకు చేయూత అందించాలని - మిగతా3లో



## వందే భారత్ స్లీపర్ వర్షెన్ వచ్చేస్తోంది

- ఈ నెలాఖరికి పట్టాలెక్కనున్న తొలి రైలు
- ఈ రైళ్లకు ప్రయాణికుల నుంచి ఆదరణ లభిస్తుండడంతో సుదూర ప్రాంతాల ప్రయాణికులను దృష్టిలో పెట్టుకొని వందే భారత్‌లో స్లీపర్ వెర్షన్‌ను తీసుకువస్తున్న విషయం తెలిసిందే.
- ఈనెల చివరి నాటికి దేశంలోనే తొలి వందే భారత్ స్లీపర్ రైలు అందుబాటులోకి రానున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడి

### అక్కుర్తి సర్పంచ్‌ని పరామర్శించిన
## మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 05:** శ్రీకాళహస్తి మండలంలోని అక్కుర్తి గ్రామపంచాయతీ సర్పంచ్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, వైఎస్సార్సీపీ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు మల్లం కృష్ణయ్యను శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీపీ సమన్వయకర్త బియ్యపు మధుసూదన్ రెడ్డి పరామర్శించారు. అక్కుర్తి సర్పంచ్ కృష్ణయ్యకు గత కొద్దిరోజుల క్రితం ఆరోగ్యం సరిలేనందున చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న బియ్యపు మధుసూదన్‌రెడ్డి శుక్రవారం అక్కుర్తి గ్రామంలోని కృష్ణయ్య ఇంటికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు తాటిపర్తి శంకర్ రెడ్డి, అక్కుర్తి ఎంపీటీసీ ప్రభాకర్, ఉడమలపాడు సర్పంచ్ మనోహర్, మంగళపురి సర్పంచ్ రవి శేఖర్ బాబు, తాటిపర్తి భాను ప్రకాష్ రెడ్డి, చలపతి, రవి, గంగారామయ్య, శివ, శ్యామ్, రమేష్, సుబ్బయ్య, బాలసుబ్రమణ్యం, ప్రభాకర్, పట్టాభి, మురుగయ్య, వీరయ్య, పోలయ్య, హేమంత్, కమ్మ కొత్తూరు ప్రకాష్ నాయుడు, రాజీవ్ గాంధీ, నాగరాజు దేవి పాల్గొన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు ఘన నివాళులు



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 05 :** రేణిగుంటలోని ఆషా స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం, సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు పూలమాల ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జూలియన్ రాజు మాట్లాడుతూ ముందుగా విద్యను బోధించి జ్ఞానాన్ని పెంపొందించే గురువులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిని దైవంగా భావిస్తూ ఎందరుకు విద్యాబోధన చేస్తున్న గురువులను గౌరవించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. తన దగ్గర చదువుకున్న విద్యార్థి ఉన్నత స్థాయిలో ఉంటే తల్లిదండ్రుల కన్నా ఎక్కువగా ఉపాధ్యాయులు ఆనందపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆషా స్వచ్ఛంద సంస్థ ముఖ్య సలహాదారులు అమ్ములు రాజు, ధనంజయ నాయుడు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## అనుప్రియాని పరామర్శించిన పెద్దిరెడ్డి



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 05:** వైకాపా పుంగనూరు నియోజకవర్గ ఎస్సీ విభాగ అధ్యక్షురాలు అనుప్రియ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడింది. ఈ నేపథ్యంలో జడ్పీ మాజీఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి ఆమె నివాసం షికారిపాలెంకు చేరుకున్నారు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ అనుప్రియను పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితులను అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైకాపా విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శి కళ్యాణ్ భరత్ నాయకులు నున్నా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 05:** మండలంలోని పలుపాఠశాలల్లో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు శెట్టిపేట పంచాయితీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేకల చిన్నేపల్లిలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయ వృత్తిలో అంచలంచెలుగా ఎదిగి అనేక ఉన్నత పదవులు అలంకరించి భారతదేశానికి ఉపరాష్ట్రపతిగా రాష్ట్రపతిగా సేవలందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించడం జరిగినది. ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయు లందరూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటును అందించి సమాజంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎదగాలని కోరడం జరిగినది. మండల ఎస్టియు అధ్యక్షులు లింగమూర్తి మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలియజేసి, ఉపాధ్యాయ వృత్తికే ఎనలేని కీర్తిని తెచ్చిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయులు అందరూ ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులకు వివిధ రకాల ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులను ఇవ్వడం జరిగినది. అదే విధంగా విద్యాబుద్ధులు నేర్పుతున్న తమ గురువులను విద్యార్థులు ఘనంగా సన్మానించి, ఉపాధ్యాయుల సేవలను కొనియాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గోవింద్, విజయశ్రీ, మోహన్, లింగమూర్తి, రామకృష్ణ,మనోహర రాణి, చంద్రశేఖర్, నాగ మునికృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులే సమాజ నిర్మాణ కర్తలు

## రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిడా.యం.ఉమేష్ రావు

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 05:** శ్రీకాళహస్తి పాఠాలతోపాటు, విద్యార్థులకు నైతిక విలువలు, క్రమశిక్షణ నేర్పించడం ద్వారా ఆదర్శవంతమైన, ఉత్తమ సమాజాన్ని నిర్మించే ఉపాధ్యాయులే అసలైన సమాజ నిర్మాణ కర్తలు అని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్రకార్య నిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు కొనియాడారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక శ్రీశుకబ్రహ్మాశ్రమంలోని యోగాశిక్షణా కేంద్రంలో ప్రధాన శిక్షకుడిగా నిరుపమానమైన సేవ చేస్తున్న ఆచార్య మార్కండేయ గురూజిని దుశ్శాలువాతో ఘనంగా సన్మానించి, వారి ఆశీస్సులు పొందడం జరిగింది. యోగా సాధనయొక్క ప్రాముఖ్యతను ప్రజలకు వివరిస్తూ, వారిలో చైతన్యాన్ని తీసుకొచ్చి, లాభాపేక్ష లేకుండా ఎంతోమంది ఔత్సాహికులకు యోగ సాధనలో మెళకువలు నేర్పిస్తున్న ఆచార్య మార్కండేయ గురూజీ, వారి శిక్షక బృందాన్ని అభినందిస్తూ, వారికి చిరు సత్కారం చేశారు. స్వాతంత్రోద్యమ సమయంలో డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ తన బోధనల ద్వారా, తన ప్రసంగాల ద్వారా లక్షలాది మంది భారతీయులను విద్యాధికులను చేసి, పరిపాలనా విభాగంలో ఆంగ్లేయుల ఆధిపత్యాన్ని అణిచి తద్వారా మన భారతీయ విద్యావంతులు పాలనలో కీలక పాత్ర పోషించారని, స్వాతంత్ర్య సాధనకు ఇదికూడా ఒక మంచి ఆలోచనగా సర్వేపల్లి సేవలను గుర్తు చేసుకు న్నారు. విద్యావంతులైన పౌరులను తయారుచేయడం ద్వారా సమాజం అభివృద్ధి చెందడానికి ఉపాధ్యాయులు దోహదపడతారు. కాబట్టి, విద్యార్థుల మేధస్సును, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్ది, వారిని మంచి పౌరులుగా తయారుచేసే ఉపాధ్యాయులు, సమాజ నిర్మాణంలో ముఖ్య మైన పాత్ర పోషిస్తార నే విషయాన్ని సర్వేపల్లి తన చేతలతో నిరూపించారని గుర్తు చేశారు. ఈ కార్య క్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం. ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పురపాలక సంఘం, 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ డా.నివేదిత మోరె, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి, తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్ర శేఖర్, ప్రొఫెషనల్ విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు గాజుల భగత్, కృష్ణమూర్తి,సంజాకుల వంశీకృష్ణ, భాస్కర్ నాయుడు, సుబ్రహ్మణ్యం రెడ్డి, డా.ఈశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు వెంకటరమణ, డిల్లీ బాబు, భాస్కర్ గుప్తా తది తరులు పాల్గొన్నారు.




### డాక్టర్ కోలారు వెంకట ప్రకాష్ మిత్ర బృదంతో కలిసి
## రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు




**వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 05:** ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వారం ఎదురుగ ప్రధాన రహదారిపైన గత కొన్ని రోజులుగా గుంతలు ఏర్పడి వాహనదారులు ఇబ్బంది పడటం, పలువురు పడిపోవడం గమనించిన జీడీ నెల్లూరు నియోజకవర్గం వైద్య విభాగ అధ్యక్షులు డాక్టర్ కోలారు వెంకట ప్రకాష్ మిత్ర బృదంతో కలిసి రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేయించారు. ఇది గమనించిన వాహనదారులు పలువురు ప్రకాష్‌ని వారి స్నేహితులని అభినందించారు. ఈ కార్యక్రమంలో యనమల దిలీప్, యనమల నవీన్, సురేష్, తిరుమల పాల్గొన్నారు.

### ఎస్ఆర్ పురం సహకార సంఘ అధ్యక్షుడుగా
## పదవి బాధ్యత చేపట్టిన కామసాని నిరంజన్ రెడ్డి



**ఎస్ ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 05:** ఎస్ఆర్‌పురం మండల సహకార సంఘ అధ్యక్షుడుగా థామస్ అనే నిరంజన్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారు. ఎస్ఆర్‌పురం మండల సహకార సంఘ కార్యాలయంలో నూతన అధ్యక్ష అధ్యక్షులు ఎన్నికైన కామసాని నిరంజన్‌రెడ్డి కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించే అనంతరం పదవి బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా సహకార సంఘ అధ్యక్షుడు కామసాని నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఆర్‌పురం మండల రైతుల అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు.. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి రైతులకు అండగా ఉంటానని తెలియజేశారు అనంతరం సహకార సంఘ అధ్యక్షుడు కామసాని నిరంజన్ రెడ్డిని అలాగే డైరెక్టర్ నాగరాజును మూలూరు గ్రామానికి చెందిన శ్రీ ఇరగాలమ్మ ఆలయ చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి శాలువాతో సన్మానించి సత్కరించారు ఈ కార్యక్రమంలో.. ములూరు చెరువు ఆయకట్టు చైర్మన్ ఉమాపతి రెడ్డి,పుల్లూరు బాబు, నోమేష్ రెడ్డి మునిరత్నం రెడ్డి డిల్లీ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగేళ్ల కష్టం ఎనబై ఏళ్ల సంతోషం
### విజయ వాణి విద్యాసంస్థలు



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 05:** కష్టపడి చదివితే అనంతరం 80 ఏళ్లు సంతోషంగా జీవించొచ్చని విజయ వాణి విద్యాసంస్థల అధినేత నాయుని చంద్రశేఖర మూర్తి అన్నారు. చౌడేపల్లి విజయవాణినగర్‌లోని విజయవాణి విద్యాసంస్థల్లో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9,10 తరగతులు మరియు ఇంటర్మీడియట్‌లలో నాలుగేళ్లు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే తరువాత జీవిత కాలం సంతోషకర జీవితం గడప వచ్చని, కుటుంబానికి, సమాజానికి ఉపయోగ పడి ఉత్తమ జీవితం గడప వచ్చని ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసినసమావేశంలో విజయవాణి విద్యాసంస్థల కరెస్పాండెంట్ నాయుని చంద్రశేఖర మూర్తి విద్యార్థులు ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. అకడమిక్ అడ్వైసర్ పురుషోత్తమ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నిత్య విద్యార్తిగా ఉండాలని జీవితమే ఒక పాఠం కావలని కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేయబడిన సమావేశంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గురుప్రసాద్ ప్రిన్సిపల్స్ జ్యోతి రాణి, కరుణ, రాధిక, విజయ వాణి స్కూల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉపాద్యాయినిలు విద్యార్థులు పాల్గొని ఉపాధ్యాయులను సన్మానించారు.

## ఎమ్మెల్యే అమర్‌ను కలసిన పీఆర్ ఈఈ



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 05:** పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డిని పంచాయతీరాజ్ ఈఈ నవీన్ కుమార్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతపురం జిల్లా నుంచి చిత్తూరు జిల్లాకు బదిలీపై వచ్చిన ఆయన మొదటి సారి ఎమ్మెల్యేను స్థానిక అధికారులతో కలసి వచ్చి ఆయన్ను కలిశారు. పెండింగ్‌లో ఉన్న పనులన్నీ పూర్తి అయ్యేందుకు సహకరించాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఈఈను కోరగా వెంటనే అన్నింటినీ పరిశీలించి పూర్తి చేయిస్తామని ఆయన హామీ ఇచ్చారు.



## వైష్ణవి ఆలయంలో శుక్రవారం విశేష పూజలు

**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 05:** మండలంలోని పుదీపట్లలో గల స్వయంభు శ్రీవైష్ణవి దేవి ఆలయంలో శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయాన్నే ఆలయ ప్రధాన అర్చకురాలు శ్రావణి ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పూజలు అలంకరణ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో స్వయం భు వైష్ణవి దేవి ఆలయం కిటకిట లాడింది. ఆలయనిర్మాణ కర్త వినోద్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఉభయ దారులు భక్తులకు పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.

## టెక్నాలజీని ఉపయోగించి ఏనుగుల కట్టడికి చర్యలు

**త్వరలో 50 హెక్టార్లలో కార్యరూపందాల్చనున్న ఎకోటూరిజం ప్రాజెక్టు**
**రాష్ట్రంలోనే కుంకీ ప్రాజెక్టు చాలా ప్రతిష్టాత్మకమైనది**
**పర్యావరణ పరిరక్షణ... జంతు సంరక్షణకు కృషి**
**ఏనుగుల దాడులతో నష్టపోయిన 80 మంది బాధితులకు**
**ఎమ్మెల్యే చేతుల మీదుగా రూ. 12.77 లక్షల పరిహారపు చెక్కుల పంపిణీ**



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 05:** ఏనుగుల దాడుల నుంచి పంట మరియు ప్రాణ నష్టాల నివారణకు ప్రభుత్వ పరంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే కుంకీ ఏనుగుల ప్రాజెక్టు తీసుకురావడం జరిగిందన్నారు. త్వరలో టెక్నాలజీతో పాటు కుంకీల ద్వారా పూర్తిగా ఏనుగుల దాడులను నివారించనున్నామన్నారు. రైతుల పంటలకు నష్టం జరగకుండా ఏనుగుల కదలికలను గుర్తించే విధంగా చిప్‌ల ఏర్పాటుతో పాటు,హ్యాంగింగ్ సోలార్ ఫెన్సింగ్, కుంకీ ఏనుగుల ద్వారా కట్టడి చేయనున్నామని వివరించారు. ఇంకా కుంకీ ఏనుగుల ప్రాజెక్టుకు ఎదురుగా 50 హెక్టార్లలో ఎకో టూరిజం ప్రాజెక్టు త్వరలో కార్యరూపం దాల్చనుందని దీంతో ఆదాయం పెరగడంతో పాటు ఉపాధి అవకాశాలు ఈ ప్రాంత వాసులకు రానున్నాయన్నారు. ఎన్నికల అనంతరం రాష్ట్రంలోనే కుంకి ఏనుగుల ప్రాజెక్టు ప్రతిష్టాత్మకంగా ఈ ప్రాంతంలో ఏర్పాటు కావడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టుతో ఓవైపు రైతులకు మేలు చేసుకుంటూ పర్యావరణ సమతుల్యాన్ని పాటించడమే గాక జంతు సంరక్షణ, వాటి నుంచి దాడులను నివారించుకోవడం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. పంట, ప్రాణ నష్ట బాధితులకు పరిహారపు చెక్కుల పంపిణీ,పలమనేరు అటవీ రేంజ్ పరిధిలో ఏనుగుల దాడులతో పంట, ప్రాణ మరియు ఆస్తి నష్టపోయిన 80 మంది బాధితులకు రూ 12.77 లక్షల విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే ఈ సందర్భంగా పంపిణీ చేశారు. అందులో పంట నష్టపోయిన 78 మందికి రూ. 7, 02,840/, పాడి ఆవు నష్టపోయిన ఓ రైతుకు రూ. 75 వేలు, ప్రాణనష్టం వాటిల్లిన బాధిత కుటుంబీకులకు రూ. 5 లక్షల పరిహారపు చెక్కులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమాలలో సబ్‌డిఎఫ్ వేణుగోపాల్‌రెడ్డిఎఫ్ఆర్ఓ నారాయణలతో పాటు ఎఫ్.ఎస్.ఓ లు ఎఫ్.బీ.వోలు మరియు సిబ్బందితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కిషోర్ గౌడ, ఆనంద, సోమశేఖర్ గౌడ్, నాగరాజు రెడ్డి, కుట్టి, జనసేన నాయకులు దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143



# కూటమి నేతల్లో ఓవర్ కాన్ఫిడెన్స్

**విజయవాడ :** అత్యధిక స్థానాలు గెలిచినప్పుడు అతి విశ్వాసం ఎక్కువగా ఉంటుంది. ఇక మనకు తిరుగేలేదనిపిస్తుంది. మరో కొన్ని దశాబ్దాల పాటు తమదే విజయం అని భ్రమిస్తుంది. అది ఎవరికైనా అంతే జరగుతుంది. అంతా ఫీల్ గుడ్ ఫ్యాక్టర్రే కనపడుతుంది. గతంలో వైసీపీ అధినేత జగన్ కూడా 151 నియోజకవర్గాల్లో గెలుపు సాధించగాలనే ఆయనను ఎవరూ పట్టుకోలేకపోయారు. ఇక మరో ముప్ఫయేళ్లు తానే సీఎం అని చెప్పుకొచ్చారు. టీడీపీ పూర్తిగా పతనమయిందని కూడా వ్యాఖ్యానించారు. ఇప్పుడు కూడా చంద్రబాబు, పవన్ కల్యాణ్ లు అదే తరహాలో కనిపిస్తున్నారు. మొన్నటి ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను చూసి 2029 ఎన్నికల్లోనూ తమదే విజయం అని గట్టిగా నమ్ముతున్నారు. తాము చేస్తున్నసంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి తమను మరోసారి అందలం ఎక్కిస్తుందని గుడ్డి నమ్మకంతో ఉన్నట్లు కనిపిస్తుంది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అలా లేవు. ఎమ్మెల్యేలపై ఏడాదిలోనే తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుంది. చంద్రబాబు ఎంత కష్టపడినా, పవన్ కల్యాణ్ తాను నీతి నిజాయితీగా ఉన్నానని చెబుతున్నప్పటికీ లోకల్ పాలిటిక్స్ కూటమిని గెలుపుదిశగా నడిపించలేవన్న విషయాన్ని గ్రహించాలి. ఎమ్మెల్యేలు చేస్తున్న పనికి ఏం చర్యలు తీసుకున్నప్పటికీ రానున్న ఎన్నికల్లో గెలుపు అనేది చాలా కష్టమేనని రాజకీయ విశ్లేషకులు సయితం అంగీకరిస్తున్నారు. ఎందుకంటే ఎమ్మెల్యేలను మార్చినా, వారి ప్రభావం ఖచ్చితంగా నియోజకవర్గంలో పడుతుందని గత ఎన్నికల్లో వైసీపీ అధినేత తీసుకున్న నిర్ణయాలే ఉదాహరణ అని గుర్తుంచుకుంటే మంచిది. గత ఎన్నికల్లో 164 స్థానాల్లో కూటమి గెలిచిన తర్వాత ఎక్కువమంది నియోజక వర్గ ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గానికి సామంతరాజుగా మారిపోయారు. అక్కడ చంద్రబాబు, లోకేశ్ ఆదేశాలు చెల్లుబాటు కావు. ప్రతిపక్ష బలహీనంగా ఉండటంతో చంద్రబాబు గుడ్డినమ్మకంతో ముందుకు వెళుతున్నారు. పవన్ కల్యాణ్ కూడా వైసీపీని ఇక అధికారంలోకి రానిచ్చేది లేదని బీరాలు పలుకుతున్నారు. కాని 2024 వరకూ ఆ మాటలను జనం నమ్మారు. ఇక పవన్ కల్యాణ్ మాటలను కూడా జనం విశ్వసించే పరిస్థితుల్లో లేరన్నది వాస్తవం. ఎంత చెప్పినా,



ఎన్ని శపథాలు చేసినా.. ఎంత గ్లామర్ ఉన్నప్పటికీ రాజకీయాలనేవి అందలం ఎక్కించినంత సులువుగానే కిందకు పడేస్తాయన్నవిషయాన్ని మరచి ఇద్దరు నేతలు వ్యవహరిస్తున్నారన్న కామెంట్స్ బలంగా వినపడుతున్నాయి. ఎంత బాగా పరిపాలన చేసినా.. ఎన్ని సంక్షేమ పథకాలను అమలు చేసినా.. ఇదిగో అభివృద్ధి అని చాటి చెప్పినా ప్రజలు మార్పు కోరుకుంటారు. అది చంద్రబాబును, పవన్ కల్యాణ్ ను చూసి ఓటెయ్యరు. తమ నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు ఈ ఐదేళ్ల పాటు వ్యవహరించిన తీరును బేరీజు వేసుకుని జనం ఓట్లేస్తారు. పథకాలు ఎవరు వచ్చినా ఇస్తారు. అభివృద్ధి అనేది ఎవరు వచ్చినా జరుగుతుందన్న నమ్మకం జనంలో ఉంటుంది. అదే సమయంలో నియోజకవర్గంలో ఎమ్మెల్యేలను చూసి మాత్రమే ఒక నిర్ణయానికి వచ్చేస్తారు. అది పార్టీలకు శాపంగా మారుతుందని గుర్తుంచుకోవాలి. అందుకే గుడ్డిగా నమ్మకుండా మరో నాలుగేళ్ల సమయంలో ఏదైనా పెనుమార్పులు తీసుకు రాగలిగితే తప్ప కూటమి ఓటమి నుంచి బయటపడే అవకాశాలు లేవన్నది విశ్లేషకులు బలంగా చెబుతున్నారు. మరి చంద్రబాబు ఏం చేస్తారన్నది చూడాలి.

# ఉత్తరాంధ్రపై కూటమి ఫోకస్

**విశాఖపట్టణం :** చంద్రబాబు– పవన్ ఫోకస్ అక్కడే. గత తెలుగుదేశం ప్రభుత్వంలో అమరావతి జపం చేశారని ఉత్తరాంధ్రని విస్మరించారని విమర్శలు ఉన్నాయి. ఏపీలో టీడీపీ కూటమి నేతలు ఉత్తరాంధ్ర మీద పూర్తి ఫోకస్ పెట్టేశారు అందుకే వరుసగా పర్యటనకు చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఒకరి తరువాత ఒకరు ఉత్తరాంధ్రాకు వస్తూనే ఉన్నారు. చంద్రబాబు విషయమే తీసుకుంటే గత నెల 29న వచ్చి అనేక కార్యక్రమాల్లో పాల్గొన్న బాబు సెప్టెంబర్ 2న మరోసారి విశాఖ వచ్చి స్థానిక అధికార కార్యక్రమాల్లో పాల్గొన్నారు తిరిగి ఈ నెల 5న ఆయన విశాఖ వస్తున్నారు. ఒక వారంలో మూడు సార్లు బాబు రావడం అంటే రాజకీయంగా ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అయితే గత నేల చివరిలో నాలుగు రోజుల పాటు విశాఖలో ఉన్నారు ఆయన జనసేన పార్టీ సమావేశాలను నిర్వహించారు బహిరంగ సభతో ఆయన విశాఖ జనాలను పలకరించారు. తిరిగి పవన్ కళ్యాణ్ ఈ నెల 5న విశాఖ వెళ్లారు ఆయన అల్లూరి జిల్లా అరకులోని గిరిన ప్రాంతాలలో పర్యటన చేస్తున్నారు. ఆదివాసీల పండుగలో ఆయన పాల్గొంటారు అని అంటున్నారు. నారా లోకేష్ కూడా గత నెలలో మూడు రోజుల పాటు విశాఖలో ఉంటూ స్థానికంగా ప్రభుత్వ ప్రైవేటు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆయన ఢిల్లీ పర్యటన తరువాత వచ్చే వారంలో విశాఖకు వస్తారని అంటున్నారు. కూటమిలోని ముగ్గురు అగ్ర నాయకులు విశాఖతో పాటు ఉత్తరాంధ్ర మీద దృష్టి పెట్టడానికి కారణం ఈ ప్రాంతాన్ని తాము విస్మరించడం లేదని బలంగా చెప్పడానికే అని అంటున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో అమరావతి జపం చేశారని ఉత్తరాంధ్రని విస్మరించారని విమర్శలు ఉన్నాయి. దానిని వైసీపీ కూడా హైలెట్ చేసింది. దాంతో 2019 ఎన్నికల్లో టీడీపీ బాగా దెబ్బ తిన్నది. వైసీపీ అధికారంలోకి వచ్చాక రాజధాని విశాఖ అని ప్రకటించింది కానీ అమలు



చేయలేకపోయింది. విశాఖ వాసులతో పాటు ఉత్తరాంధ్ర ప్రజలు రాజధాని అమరావతిగా ఉండడానికి సమ్మతి తెలిపినా తమ ప్రాంతం కూడా అభివృద్ధి చెందాలని తీవ్రంగా కోరుకుంటున్నారు. ఈ విషయంలో ఎలాంటి రాజీ అయితే లేదని అంటున్నారు. ఇపుడు చూస్తే అమరావతి చుట్టూనే కూటమి ప్రభుత్వం ఆలోచనలు ఎక్కువగా తిరుగుతున్నాయని వైసీపీ విమర్శిస్తోంది. తాజాగా వైసీపీ మాజీ మంత్రి గుడివాడ అమరనాథ్ మీడియాతో మాట్లాడుతూ విశాఖలో ఈవెంట్లు అమరవతిలో పేమెంట్లు అని హాట్ కామెంట్స్ చేశారు. విశాఖను కేవలం వాడుకుని వదిలేస్తున్నారు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బహుశా ఇలాంటి విమర్శలు కూడా కూటమిని ఆలోచనల్లో పడవేసి ఉంటాయని అంటున్నారు అందుకే ఉత్తరాంధ్రాను తాము ఎంతగానో అభివృద్ధి చేస్తున్నామని చెప్పడానికి వరసగా పర్యటనలు చేయడమే కాకుండా ఎవరో ఒకరు తరచూ అధికారిక పర్యటనలతో ప్రభుత్వ కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా జనాలలో ఉండేలా చేసుకుంటున్నారు అని అంటున్నారు. అయితే మాటలు ప్రకటనలు ఎంత ఘనంగా ఉన్నా అభివృద్ధి కూడా అంతే గంభీరంగా సాగితేనే ఫలితం ఉంటుంది అని అంటున్నారు.

# కొత్త పాలసీలు అక్కరకు వచ్చేనా

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో పెట్టుబడుల కోసం అనేక ప్రయత్నాలు చేస్తుంది. ఉపాధి అవకాశాలు పెంచడమే కాకుండా, నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపాలన్న ఉద్దేశ్యంతో పరిశ్రమలకు బంపర్ ఆఫర్ ఇస్తుంది. పారిశ్రామికాభివృద్ధి కోసం విన్నూత్న నిర్ణయాలను తీసుకుంటుంది. ప్రపంచ ప్రఖ్యాత ఐటీ కంపెనీలను రాష్ట్రానికి తీసుకు వచ్చేందుకు భూములకు తక్కువ ధరకు ఇచ్చేందుకు కూడా సిద్ధపడింది. దీని వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తే తలసరి ఆదాయం పెరిగే అవకాశముందని అంచనా వేసి సరికొత్త విధానాన్ని ప్రకటించింది. ఈ విధానం కింద ఎకరా భూమిని కేవలం 99 పైసల నామమాత్రపు లీజు ధరకు కేటాయించనున్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం ఆశిస్తోంది. .. ప్రభుత్వం తెచ్చిన 'టెక్‌హబ్ పాలసీ 4.0' ప్రకారం, విశాఖపట్నం, అమరావతి, తిరుపతి నగరాల్లో భూములు కేటాయించనున్నారు. ఫార్చ్యూన్‌-500, ఫోర్బ్స్ గ్లోబల్ జాబితాలో ఉన్న పెద్ద ఐటీ సంస్థలు మాత్రమే ఈ పథకానికి అర్హులుగా పేర్కొనడంతో బడా కంపెనీలను



ఆకట్టుకునే ప్రయత్నమని చెప్పక తప్పదు. కంపెనీలు మూడేళ్లలో కనీసం మూడు ఉద్యోగాలు సృష్టించాలన్నది ప్రభుత్వం విధించిన ప్రధాన షరతు. బెంగళూరు, హైదరాబాద్ వంటి ఐటీ నగరాలతో పోటీపడి, రాష్ట్రాన్ని ఒక ప్రధాన టెక్ హబ్‌గా మార్చాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఇప్పటికే టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలకు భూములు కేటాయించారు. మరికొన్ని ప్రముఖ కంపెనీలు కూడా క్యూ కట్టే అవకాశముందన్న అంచనాలు వినపడుతున్నాయి. కేబినెట్ ఆమోదం పారిశ్రామికవేత్తలను ఆకర్షించడమే కాకుండా... ఈ పథకం చూడటానికి పారిశ్రామికవేత్తలకు ఆకర్షణ కోసమే కాకుండా ఉపాధి అవకాశాలు పెరిగి నిరుద్యోగ శాతం తగ్గించేందుకు ఉపయోగపడుతుందని భావించి కొత్త పాలసీని ప్రకటించారు. భూములు కారు చౌకగా ఇస్తున్నందున భూముల కోసమని కాకుండా, తమ కంపెనీ విస్తరణ కోసమయినా రాష్ట్రానికి వస్తారని కూటమి ప్రభుత్వం ఆశగా ఉంది. 2014లో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత వెనకబడిన ప్రాంతమైన అనంతపురం జిల్లాలో కియా పరిశ్రమను తేవడంతో ఆయన పేరు రాష్ట్ర వ్యాప్తంగా మారుమోగింది. మొన్నటి ఎన్నికల సమయంలో అది కూడా ఆయన గెలుపునకు తోడ్పడింది. ఇప్పుడు అదే విధంగా తక్కువ ధరకు భూములిచ్చైనా భారీ పరిశ్రమలను తెచ్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుంది. చంద్రబాబు సర్కార్ చేస్తున్న ఈ ప్రయత్నం ఫలిస్తే మరొకసారి విజయానికి దగ్గరగా వెళతామన్న నమ్మకంతో పార్టీ నేతలున్నారు.

## రాష్ట్రాభివృద్ధికి సహకారం అందించండి

-మొదటిపేజీ తరువాయి

విజ్ఞప్తి చేశారు. విద్యాప్రమాణాల మెరుగుదలకు రాష్ట్ర విద్యారంగంలో అనేక సంస్కరణలు అమలు చేస్తున్నామని.. ఉన్నతవిద్యలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు సహకారం అందించాలని కోరారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 15నెలలుగా కేంద్రం సహకారంతో పలు సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తున్నామని చెప్పారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశంలోని కోట్లాది పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించిన ప్రధాని మోదీకి మంత్రి లోకేశ్ కతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో గత కొంతకాలంగా నెలకొన్న వివిధ పరిణామాలను ఆయన వివరించారు. ప్రధాని స్పందిస్తూ.. రాష్ట్రాభివద్ధికి అన్నివిధాలా సహకారం అందిస్తామని చెప్పారు. యోగాంధ్ర నిర్వహణపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను ఈ సందర్భంగా ప్రధానికి లోకేశ్ బహుకరించారు.

## మధ్యవర్తిత్వంతో సత్వర న్యాయం

-మొదటిపేజీ తరువాయి

సంతోషదాయకం. ప్రజాస్వామ్యంలో భారతీయ న్యాయవ్యవస్థ ఓ మూల స్తంభం. రాజ్యాంగపరమైన హక్కుల్ని, చట్టాన్ని కాపాడే అత్యంత కీలకమైన వ్యవస్థ. నిబద్ధతకు, నిష్పాక్షికతకు, పారదర్శకతకు పెట్టింది పేరు. కొన్ని సమయాల్లో కాస్త ఆలస్యమైనా న్యాయం దక్కుతుందనే నమ్మకం ప్రతీ పౌరుడికీ ఉంది. భారత్ అత్యంత వేగంగా సంస్కరణల్ని అమలు చేస్తోంది. గత ఏడాదిగా ఏపీలో వంద బిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తున్నాయి. ప్రతిష్టాత్మక సంస్థలు తమ కార్యకలాపాలు ఏర్పాటు చేస్తున్నాయి. కంపెనీలు, వ్యవస్థలు వస్తున్న నేపథ్యంలో వివాదాల పరిష్కారానికి మీడియేషన్ లాంటి ప్రత్యామ్నాయ న్యాయ వ్యవస్థలు అందుబాటులోకి రావాలి. ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ సిస్టం రావాలి. సులభంగా ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు టెక్నాలజీని కూడా అందిపుచ్చుకోవాలి.' అని అన్నారు. విశాఖలో ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్ ఎకో సిస్టం ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. పెరిగిపోతున్న వివాదాలు, కేసుల పరిష్కారానికి కొత్తగా కోర్టులు ఏర్పాటు చేయటంతో పాటు మీడియేషన్, ఆర్బిట్రేషన్ కు కొత్త వ్యవస్థలు రావాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇప్పటికీ చాలా మంది పౌరులు కేసులు దాఖలు చేసి కోర్టులకు వెళ్లటం అవమానంగా భావిస్తారని దీన్ని మీడియేషన్ ప్రక్రియ చక్కని పరిష్కారమని అన్నారు. దేశం అమలు చేస్తున్న సంస్కరణలు, కొత్త వ్యవస్థలు అందుబాటులోకి వస్తున్న నేపథ్యంలో వివాదాలు తగ్గించుకోవటమే ఆర్థిక వ్యవస్థకు కీలకం అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. దానికి అనుగుణంగా వివాదాల పరిష్కారానికి ప్రత్యామ్నాయ వ్యవస్థలను రూపోందించుకోవాల్సి ఉందన్నారు. ఈజ్ ఆఫ్ జస్టిస్ ప్రక్రియలో భాగంగా వర్చువల్ హియరింగ్స్, ఈ%–%ఫైలింగ్, మొబైల్ అప్‌డేట్స్ లాంటి సాంకేతికతను అమలు చేయాల్సి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ పీఎస్ నరసింహ, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, ఇతర న్యాయమూర్తులు, న్యాయ నిపుణులు హాజరయ్యారు.

## ఆందోళన వద్దు..

-మొదటిపేజీ తరువాయి

అందించాలని కలెక్టర్లను ఆదేశించారు. క్రిష్ణా, బాపట్ల, కడప జిల్లాల్లో సమస్యలు ఎక్కువగా ఉన్నందున కలెక్టర్లు త్వరితగతిన స్పందించి పరిష్కరించాలన్నారు. నిల్వలు ఎక్కువున్న ప్రాంతాల నుండి డిమాండ్ ఉన్న ప్రాంతాలకు యూరియా సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, రవాణా ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. రబీ సీజన్ కోసం 9.5 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను ఇప్పటికే రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. గంగవరం, కాకినాడ పోర్టుల నుండి రాష్ట్రానికి రావాల్సిన 53 వేల మెట్రిక్ టన్నుల యూరియా సమయానికి చేరుకునేలా రాష్ట్ర అధికారులు, పోర్ట్ అధికారులు, రైల్వే అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. సోషల్ మీడియా, వార్తా పత్రికల్లో వచ్చే తప్పుడు కథనాలపై వెంటనే స్పందించాలని, ప్రతిరోజూ వాస్తవాలు, యూరియా నిల్వల పరిస్థితిపై మీడియాకు కలెక్టర్లు వివరణ ఇవ్వాలని సూచించారు. యూరియా సరఫరాపై డయల్ యూవర్ కలెక్టర్ అనే కార్యక్రమానికి ప్రారంభించిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షాను మంత్రి అభినందించారు. పలు చోట్ల మన గ్రోమోరు దగ్గర ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో ప్రత్యేక షాపులు ఏర్పాటు చేసి రైతులకు యూరియా అందేలా కలెక్టర్లు చొరవ చూపాలని మంత్రి ఆదేశించారు. జిల్లాల వారిగా యూరియా నిల్వలపై ప్రత్యేక దష్టి పెడితే ఒక అంచనాకు వస్తామని, రైతులకు సులువుగా పంపిణీ చేసేందుకు అడ్డంకులు తొలుగుతాయన్నారు. మండలాల వారిగా ప్రత్యేక బందాలను ఏర్పాటు చేసి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, రాబోవు 10 రోజుల వరకు కలెక్టర్లు యూరియా పంపిణీ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. అవసరమైతే టోకెన్ పద్ధతిలో యూరియా పంపిణీ చేసేందుకు ప్రణాళిక సిద్దం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో యూరియా పంపిణీ కి సంబంధించి సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్ తయారుచేసి వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిపారటట్మెంట్ పర్యవేక్షిస్తుందని ఈ.ఓ స్పెషల్ సీఎస్ రాజశేఖర్ మంత్రికి తెలిపారు. ఈ టెలీకాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఈ.ఓ స్పెషల్ సీఎస్ రాజశేఖర్ , వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు, క్రిష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా, శ్రీకాకుళం జిల్లా స్వప్నిల్ దినకర్ పుడ్నకర్, బాపట్ల జిల్లా కలెక్టర్ మురళి, విజయనగరం జిల్లా కలెక్టర్ అంబేద్కర్, కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్, ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ చేతన్ పాల్గొన్నారు.

## ఆందోళన వద్దు..

-మొదటిపేజీ తరువాయి

అందించాలని కలెక్టర్లను ఆదేశించారు. క్రిష్ణా, బాపట్ల, కడప జిల్లాల్లో సమస్యలు ఎక్కువగా ఉన్నందున కలెక్టర్లు త్వరితగతిన స్పందించి పరిష్కరించాలన్నారు. నిల్వలు ఎక్కువున్న ప్రాంతాల నుండి డిమాండ్ ఉన్న ప్రాంతాలకు యూరియా సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, రవాణా ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. రబీ సీజన్ కోసం 9.5 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను ఇప్పటికే రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. గంగవరం, కాకినాడ పోర్టుల నుండి రాష్ట్రానికి రావాల్సిన 53 వేల మెట్రిక్ టన్నుల యూరియా సమయానికి చేరుకునేలా రాష్ట్ర అధికారులు, పోర్ట్ అధికారులు, రైల్వే అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. సోషల్ మీడియా, వార్తా పత్రికల్లో వచ్చే తప్పుడు కథనాలపై వెంటనే స్పందించాలని, ప్రతిరోజూ వాస్తవాలు, యూరియా నిల్వల పరిస్థితిపై మీడియాకు కలెక్టర్లు వివరణ ఇవ్వాలని సూచించారు. యూరియా సరఫరాపై డయల్ యూవర్ కలెక్టర్ అనే కార్యక్రమానికి ప్రారంభించిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షాను మంత్రి అభినందించారు. పలు చోట్ల మన గ్రోమోరు దగ్గర ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో ప్రత్యేక షాపులు ఏర్పాటు చేసి రైతులకు యూరియా అందేలా కలెక్టర్లు చొరవ చూపాలని మంత్రి ఆదేశించారు. జిల్లాల వారిగా యూరియా నిల్వలపై ప్రత్యేక దష్టి పెడితే ఒక అంచనాకు వస్తామని, రైతులకు సులువుగా పంపిణీ చేసేందుకు అడ్డంకులు తొలుగుతాయన్నారు. మండలాల వారిగా ప్రత్యేక బందాలను ఏర్పాటు చేసి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, రాబోవు 10 రోజుల వరకు కలెక్టర్లు యూరియా పంపిణీ సజావుగా జరిగేలా చూడాలని సూచించారు. అవసరమైతే టోకెన్ పద్ధతిలో యూరియా పంపిణీ చేసేందుకు ప్రణాళిక సిద్దం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో యూరియా పంపిణీ కి సంబంధించి సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్ తయారుచేసి వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిపారటట్మెంట్ పర్యవేక్షిస్తుందని ఈ.ఓ స్పెషల్ సీఎస్ రాజశేఖర్ మంత్రికి తెలిపారు. ఈ టెలీకాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఈ.ఓ స్పెషల్ సీఎస్ రాజశేఖర్ , వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు, క్రిష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా, శ్రీకాకుళం జిల్లా స్వప్నిల్ దినకర్ పుడ్నకర్, బాపట్ల జిల్లా కలెక్టర్ మురళి, విజయనగరం జిల్లా కలెక్టర్ అంబేద్కర్, కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్, ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ చేతన్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన ఏఎంసి చైర్మన్ రాజన్న



**పలమనేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్,సెప్టెంబర్ 05 :**
పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డిని గంగవరం మండలం ఆలకుప్పంనకు చెందిన రాజన్న శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో కలిసి ఘనంగా సన్మానించారు. పలమనేరు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తన పేరును ఖరారు చేయడంతో స్థానిక శాసనసభ్యులను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన సామాజిక వర్గానికి చెందిన వాల్మీకి కులస్తులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యేను మరియు రాజన్నను సన్మానించారు. నియోజకవర్గంలో వాల్మీకులకు ఏఎంసీ చైర్మన్ పదవిని కేటాయించడంపై వారు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డిపల్లి మండల పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ్, గంగవరం మండల పార్టీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది ఎల్.భాస్కర్‌లతో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ద్రావిడ విశ్వవిద్యాలయములో
## ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**గుడిపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 05:**
కుప్పం నియోజకవర్గం గుడిపల్లి మండలంలోని ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా సెప్టెంబర్ 5 డాక్టర్ సర్వేడ్లల్ల రాధాక్రిష్ణన్ జన్మదినోత్సవం సందర్భంగా విద్యా విభాగములో ఉపాధ్యాయ దినోత్సవాన్ని సెప్టెంబర్ 4 శరిచిన ఘనంచి జరుపు కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యావిభా గాధిపతి ఆచార్య డి. శ్రీనివాస్ కుమార్ ఆధ్యర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరుపుకొన్నారు. ఆచార్య డి. శ్రీనివాస్ కుమార్ స్మారకోపన్యాసం చేస్తూ ప్రాచీన భారతదేశములో గురువు యొక్క ఔన్నత్యాన్ని వివరిస్తూ ప్రాచీన భారతీయ తాల్విక దర్శనాలైన షడ్దర్శనాలు గురించి వీటిని ప్రవచించిన గురువులు గురించి భారతీయ తత్వశాస్త్ర ఔన్నత్యాన్ని, అపార జ్ఞానవంతుడు, జ్ఞాననిధి, వేదాలు గురించిక్షుణ్ణంగా తెలిసిన యజ్ఞవల్క్యుడు గురించి ప్రాచీన భారతీయ తాత్మిక గురువులైన ఆదిశంకరాచార్యులు గురించి, ప్రాచీన భారత దేశములో మహిళా విద్యా శాఖాముకులైన గార్గి, మైత్రేయి, కాత్యాయిని గురించి ఆధునిక భారతీయ గురుశిష్యులైన రామక్రిష్ణ పరమహంస-స్వామి వివేకానందుల గురించి గురుశిష్యుల బంధం గురించి విద్యార్థులకు తెలియచేశారు. ప్రసంగంలో చివరగా ఆదిశంకరా చార్యులు భాష్యం రచించిన 'ప్రజ్ఞాపనిషత్తు" గురించి తెలుయుచేశారు. శ్రీవార్డులకు విద్యార్థులు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకారులు తెలుదుచేశారు. ఈ ఆనంద సమయంలో విద్యార్థులు ఆచార్యులు, సహాచంచారులను ఘనంగా సత్కరిస్తూ మలములు సంచణని గురువుల పట్ల తమ విధేయ తను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో విద్యా విభాగానికి చెందిన ఆచార్యులు, ఆర్. మంద, యస్. విజయనర్జిణి, సహాయాంచారులు వి. మెర్సిజ్యోతి, వి. సరస్వతి, పరిశోధక విద్యార్థులు, చిఇది ఛాత్రోపాధ్యాయులు, అధ్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు.

## నరసింహులు నాయుడు మృతదేహానికి
## నివాళులర్పించిన కృపా లక్ష్మి



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 05:**
ఎస్ఆర్‌పురం మండలం 50 బసివి రెడ్డిపల్లి గ్రామానికి చెందిన సాక్షి దినపత్రిక ఏడివిటి మేనేజర్ వెంకటరత్నం తండ్రి, వైయస్సార్ సీనియర్ నాయకుడు బి నరసింహారావు నాయుడు మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైఎస్ ఆర్సిపి ఇన్చార్జి కృపా లక్ష్మి, ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు గురవారెడ్డి, మండల అధ్యక్షులు మణి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్యామ్ తో పాటు పలువురు నాయకులు నివాళులర్పించారు.

## ఉపాధ్యాయులకు సన్మానం చేసిన కోలా ఆనంద్

**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 05:**



శ్రీకాళహస్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి రోజున ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ఆ మహానుభావునికి నివాళలు అర్పించి ఉపాధ్యాయులు వెంకట కృష్ణయ్య, ఈగల వెంకటరమణ, రవిబాబు, సురేంద్ర, రమేష్ ఘన సన్మానం చేసి వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగనది. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయుని నుంచి ఈ దేశ రాష్ట్రపతి వరకు సేవలు అందించడం మనందరికీ గర్వకారణం అని, ఆదర్శ ప్రాయుడని కొనియాడారు. మన జీవితంలో ఉన్నత స్థానం గురువులకు ఇస్తాము, మనల్ని జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో ఒక గురువు కృషి వెలకట్టలేనిది. అటువంటి గొప్ప వ్యక్తులను స్మరించుకుంటూ, విద్యార్థులను చదువుతోపాటు ఈ దేశం యొక్క సంస్కృతిని, సాంప్రదాయాలను, తీర్చి దిద్దె గురువులు ఈ దేశ భవిష్యత్తును నిర్ణయించేది గురువులు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం రెడ్డి, మునీంద్ర, జయ చంద్ర రెడ్డి, రమేష్, సుబ్బు, శర్మ , బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, పట్టణ మాజీ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, సీనియర్లు ఇమిడిసెట్టి మోహన్ రావు, కోనేటి అయ్యప్ప, నరేంద్ర, పట్టణ ప్రధాన కార్యదర్శిలు చందు రాయల్, సిద్దు రాయల్, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు సజ్జ హరీష్, పట్టణ యువ మోర్చా అధ్యక్షులు తానికొండ్ల భరత్ నాయుడు, చోటు, తులసి, కుమార్, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ గిరిధర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న కిషోర్ కుమార్




**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 05:**
శ్రీకాళహస్తి ముచ్చివోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన పసుపులేటి కిషోర్ కుమార్ జిల్లా ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు. తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా శుక్రవారం కచపి ఆడిటోరియంలో అవార్డు అందుకున్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఈ అవార్డు నా ఒక్కరి కృషి కాదు. పాఠశాల సిబ్బంది సహకారం, విద్యార్థుల కృషి, గ్రామ ప్రజల ప్రోత్సాహం వల్లే సాధ్యమైందని అన్నారు. భవిష్యత్తులో మరింత సేవ చేయడానికి ఇది నాకు ప్రేరణగా నిలుస్తుందిఅని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, పుత్తూరు ఎమ్మెల్యే భాను ప్రకాష్ నాయుడు,నరసింహ యాదవ్, సుగుణమ్మ, విద్యాశాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కుప్పం కడ ఆధ్వర్యంలో
## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు









**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 05:**
జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారంరోజు కుప్పం పీ.ఇ.ఎస్ హాల్‌లో కడ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ శ్రీకాంత్ పాల్గొనగా, కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మార్మట్ (ఐ ఎ ఎస్), PKM UDA కూడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం, రెస్కో చైర్మన్ ప్రతాప్, రాజ్‌కుమార్ , స్థానిక పార్టీ నాయకులు ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమై, విద్యార్థులు భరతనాట్యం మరియు ఫోక్ డాన్స్ ప్రదర్శనలు చేశారు. అనంతరం ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహించి, వారి సేవలను గుర్తించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, "సమాజ భవిష్యత్తును తీర్చిదిద్దే గురువుల కృషి ఎప్పటికీ మరువలేనిది. ఉపాధ్యాయులు సమాజానికి ప్రేరణ, విద్యార్థులకు మార్గదర్శకులు" అని పేర్కొన్నారు.ఈ వేడుకలో కడ సలహా కమిటీ సభ్యులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నోబెల్ పాఠశాలలో
## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 05:**
కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండల పరిధిలోని నోబెల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు శుక్రవారం నాడు ఉపాధ్యాయ దినోత్సవాన్ని కరెస్పాండెంట్ సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఉపాధ్యాయులు సాంప్రదాయ ఏకరూప దుస్తులతో హాజరై చూపరులను ఆకట్టుకున్నారు. ఈ వేడుకలలో భాగంగా పాఠశాలను రంగురంగుల ముగ్గులతో అలంకరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపల్ నాగలక్ష్మి మాట్లాడుతూ పురాణాలలో గురువుకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఒక ఉపాధ్యాయుడిగా తన జీవితాన్ని ప్రారంభించి, రాష్ట్రపతిగా ఎదిగిన విధానాన్ని వివరించారు. ఉపాధ్యాయ వృత్తికే వన్య తీసుకువచ్చిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జ్ఞాపకార్థం ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## చెరువు ప్రాంతాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
## ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర శ్రీకాంత్

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 05:**



హంద్రీనీవా కాలువలో కుప్పంలోని చెరువులలో ప్రవహిస్తున్న నీళ్లను చూసేందుకు వస్తున్న పిల్లలు సరదాగా ఈత కొట్టేందుకు వెళ్లి.. ప్రమాదానికి గురవుతున్నారని తల్లితండ్రులు జాగ్రత్త వహించాలని ప్రభుత్వ విపి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలియజేశారు. ఇన్నాళ్లు నీరు లేక ఇంకి న చెరువుల్లో మట్టి కోసం తవ్వకాలు జరిగి, సమాంతరంగాలేని చెరువుల్లో నీరు నిండుకొని లోతు కనిపెట్టలేని పరిస్థితి ఉండటం వలన, ఈత కొట్టేందుకు వెళ్లి శుక్రవారం రోజు పరమ సముద్రం చెరువులో ఓ పిల్లవాడు కనిపించకపోవడం బాధాకారం. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు జాగ్రత్త వహించాలని కోరారు. ఈ కార్య క్రమంలో రాజకుమార్, రెస్కోచ్చేర్మన్ ప్రతాప్, భాగ్యలక్ష్మి, కుప్పం పట్టణ, గ్రామీణ వలయా అధికారులు శంకరయ్య ,మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

### సంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నమే
## ఓనం పండుగ
### కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ వైస్ చైర్మన్ డా .ఎన్.సునీల్ రాజ్






**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 05:**
కుప్పం నర్సింగ్ కాలేజీలో ఓనం పండుగను శుక్రవారము నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ వైస్ చైర్మన్ డా . ఎన్.సునీల్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అయన మాట్లాడుతూ ఓనం, దక్షిణ భారతదేశ రాష్ట్రమైన కేరళలో అతిపెద్ద పండుగ అని , కేరళ ప్రజలు 10 రోజుల పాటు ఆనందంతో చేసుకునే ఓ అద్భుతమైన పండుగ అని, ఇది రాజు మహాబలి విజయంతో స్వదేశానికి రావడాన్ని సూచిస్తుంది అని తెలిపారు . కుప్పం నర్సింగ్ కాలేజీ విద్యార్థులు ఓనం సంబరాలను జరుపుకోవడం ఆనందంగా ఉన్నదని తెలిపారు . ఈ ఓనం పండుగ ప్రతి ఒక్కరి జీవితములో నూతనమయిన సంతోషాన్ని వెలుగును ఆనందాన్ని నింపాలని ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, కవాతులు నిర్వహించారు, పువ్వులను ఉపయోగించి ఎంతో అద్భుతంగా విద్యార్థులు ముగ్గులను కాలేజీ ప్రాంగణములో వేశారు, ఇది ఎంతగానో ఆహుతులను ఆకొట్టుకొన్నది. ఈ సందర్బంగా నిర్వహించిన కేరళ సాంప్రదాయ సాంస్కృతిక పోటీలలో గెలిపొందిన విద్యార్థినిలకు బహుమతులు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమములో నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ విమల జోసఫ్, కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ డా ఎస్ .సుధాకర బాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



### వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న
## కౌన్సిలర్లు
## జిమ్ దాము

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 05:**
కుప్పం కంగుంది గ్రామములో కొత్తగా వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో వాల్మీకి కౌన్సిలర్లు జిమ్ దాము, సురేష్ నాయుడు, మరియు వాల్మీకి కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి కృషి చేస్తా
### కురుగొండ సొసైటీ డైరెక్టర్ అలిమిలి మల్లికార్జున్ రెడ్డి



**ఓజిలి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 05:**
రైతుల సంక్షేమానికి కృషి చేస్తా నని నూతనంగా ఎన్నికైన కురుగొండ సొసైటీ డైరెక్టర్ అలి మిల్లి మల్లికార్జున్ సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు.సూళ్లూరుపేట శాసనసభ్యులు విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంలు ముఖ్య అతిథిగా విచ్చేసి, నూతనంగా ఎన్నికైన సొసైటీ డైరెక్టర్ అలిమిల్లి మల్లికార్జున్‌ని ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ఎన్నికైన సొసైటీ అధ్య క్షులు,సొసైటీ డైరెక్టర్లు రైతుల సంక్షేమానికి కృషి చేయాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కోరారు. ఈ సందర్భంగా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని సొసైటీ డైరెక్టర్ అలిమిల్లి మల్లికార్జున్ రెడ్డి పేర్కొన్నారు. సహకార సంఘాల్లో రైతులకు తక్కువ వడ్డీకే రుణాలు అందించి వారిని అప్పుల ఊబీలో పడకుండా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు రైతులకు పెట్టుబడి సాయం అందించి భరోసా కల్పిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో అర్హులైన రైతులకు పారదర్శకంగా రుణాలు అందించి మంచిపేరు తీసుకొచ్చేలా కృషి చేస్తానని తెలియజేశారు.కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు పదవులు వరిస్తాయన్నారు. వ్యవసాయ అభివృద్ధికి కృషి చేస్తానని రైతులకు భరోసా ఇచ్చారు. అనంతం ఏఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, మండల అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు,గోపాల్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, సీనియర్ నాయకులు కంకణాల సత్యవరప్రసాద్ నాయుడు, తిరుపతి పార్లమెంటు బిసి సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య యాదవ్, తదితర నాయకులు నూతనంగా ఎన్నికైన సొసైటీ డైరెక్టర్ అలిమిలి మల్లికార్జున్ రెడ్డిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143